# బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ సుభిక్షం

- మార్కండేయలిఫ్ట్ ద్వారా పొలాలకు సాగునీరు
- రైతుబంధు ఆపింది కాంగ్రెస్సే...
- ఆ పార్టీకి అధికారంలోకి వస్తే కల్లోలమే..
- బిజినేపల్లిలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



బిజినేపల్లిలో ప్రచారంలోమాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి

బిజినేపల్లి, నవంబర్ 27 : తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వట్టెం, గంగారం, సల్కర్‌పేట్, వెంకటాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కండేయ ప్రాజెక్టు ద్వారా మండలంలోని ఐదు గ్రామాలు 15 తండాల పరిధిలోగల 8 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. రైతులకు యాసంగి పంటకు సంబంధించి రైతుబంధు పడకుండా కాంగ్రెస్ అడ్డుపడుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కల్లోలం జరుగుతదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత వెనుకబడ్డ ఈ ప్రాంతాన్ని కేసీఆర్ సారథ్యంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లపాటు ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. దామోదర్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. ఆరు నూరైనా నూరు ఆరైనా తెలంగాణలో వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమన్నారు. అనుకున్న సమయంలో మార్కండేయ రిజర్వాయర్ని పూర్తి చేసి రైతుల పంట పొలాలకు నీరు అందించనున్నారు. ప్రాజెక్టు పూర్తవడంతో రైతుల చిరకాల కోరిక తీరిందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్, నాగర్‌కర్నూల్‌లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి లేకుంటే ఈ ప్రాంత ప్రజలకు ఈ మార్కండేయ రిజర్వాయర్ ద్వారా పంట పొలాలకు సాగునీరు అందేది కాదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మళ్లీ కష్టాలు మొదలవుతాయన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కుర్మయ్య ,నాగం దినకర్ రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, బాలరాజ్ గౌడ్, పులేందర్ రెడ్డి, మాన్యనాయక్ తదితరులు ఉన్నారు.కాగా మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల ప్రచారం కొనసాగింది.



చేగుంటలో ర్యాలీ పాల్గొన్న మహిళలు



బిజినేపల్లిలో ర్యాలీలో పాల్గొన్న బీఆర్‌ఎస్ శ్రేణులు

**మహిళల ర్యాలీ**

తిమ్మాజిపేట, నవంబర్ 27 : మండలంలో సోమవారం వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్‌కు మద్దతుగా మహిళలు కదంతొక్కారు. గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని, కేసీఆర్‌ను మద్దతివ్వాలని, మర్రి జనార్దన్‌రెడ్డిని మరో సారి గెలిపించాలని కోరుతూ ర్యాలీలు నిర్వహించారు. చేగుంటలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**మరోసారి మర్రిదే గెలుపు**

తిమ్మాజిపేట, నవంబర్ 27 : నాగర్‌కర్నూల్‌లో మూడో సారి గులాబీ జెండా ఎగురుతుందని, మర్రి హ్యాట్రిక్ కొడతారని బీఆర్‌ఎస్ నాయకులు దీమా వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు జోగుప్రదీప్, వైస్‌ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు వేణుగోపాల్‌గౌడ్ విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రజలు ఎమ్మెల్యే మర్రి వెంటే ఉన్నారని, ఏ గ్రామానికి వెళ్లిన బ్రహ్మరథం పడుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ సంక్షేమం, అభివృద్ధి ఫలాలు ప్రతి ప్రతీ గడపకూ అందాయన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను నమ్మే స్థితిలో ప్రజలు లేరని,వారి గ్యారెంటీలను పట్టించుకోవడం లేదని తెలిపారు. సొంత మండలం తిమ్మాజిపేటలో మర్రికి భారీ మెజారిటీ ఇస్తామన్నారు. మంగళవారం ఎమ్మెల్యే మర్రి మండల కేంద్రంలో ప్రచారంలో పాల్గొంటారని, ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ పర్షవేది, బెక్కరిశివ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే సమక్షంలో చేరిక**

తిమ్మాజిపేట, నవంబర్ 27 : మండలంలో గుమ్మకొండ గ్రామానికి చెందిన యువకులు బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి కలిసి ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే వారికి స్వాగతం పలికారు. రాష్ట్రంలో కేసీఆర్, నియోజకవర్గంలో మర్రి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. కార్యక్రమంలో అయూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పోలింగ్‌కు ఏర్పాటు

- జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, నవంబర్ 27 : జిల్లాలో పోలింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. పోలింగ్‌రోజు సన్నద్ధత ఈవీఎం డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ కేంద్రాల ఏర్పాటుపై సోమవారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎలక్టరోల్ అధికారి వికాస్‌రాజ్ ఎనికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పోలింగ్ రోజున తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్ వివరిస్తూ పోలింగ్‌రోజున ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సెక్టోరియల్ అధికారులకు పూర్తి శిక్షణ ఇచ్చి అన్ని వసతులతో సిద్ధం చేశారన్నారు. జిల్లా కేంద్రంలో ఒక కంట్రోల్ రూం ఏర్పాటు చేయడంతో పాటు రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో సైతం ఒక్కో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. కొల్లాపూర్ రిటర్నింగ్ అధికారి కుమార్‌దీపక్, అదనపు కలెక్టర్ సీతారామరావు, నాగర్‌కర్నూల్ రిటర్నింగ్ అధికారి వెంకటరామరెడ్డి, అచ్చంపేట రిటర్నింగ్ అధికారి గోపి రామ్, నోడల్ అధికారులు తదితరులు వీ.సీలో పాల్గొన్నారు.

## 4386 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం

నాగర్‌కర్నూల్, నవంబర్ 27: 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు ఆయా నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో భాగంగా సోమవారం వరకు నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 14 మంది వృద్ధులు, 19 మంది వికలాంగులు, అత్యవసర సేవలకు చెందిన 25 మంది,అచ్చంపేట లో 71 మంది వృద్ధులు, 51 మంది వికలాంగులు, అత్యవసర సేవలకు చెందిన 18 కొల్లాపూర్ లో 26 మంది వృద్ధులు, 36 మంది వికలాంగులు అత్యవసర సేవలకు చెందిన 62 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నట్లు కలెక్టర్ ఉదయ్‌కుమార్ వెల్లడించారు. జిల్లాలో మొత్తం 300 మంది హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోగా ఆదివారం వరకు మొత్తం 260 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగంలో భాగంగా సోమవారం సాయంత్రం వరకు నాగర్‌కర్నూల్ నియోజకవర్గం పరిధిలో 965 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో 1361 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో 652 మంది ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోగా జిల్లాలోని ఎన్నికల సిబ్బంది రాష్ట్రంలోని ఇతర జిల్లా నియోజకవర్గాల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ఎన్నికల సిబ్బంది 1148 మంది ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంకా వినియోగించుకోవాల్సిన 2500 మంది ఎన్నికల విధుల్లో పాల్గొని సిబ్బంది ఈనెల 28వ తేదీ వరకు వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న 7 లక్షల 90 వేల 76 మంది ఓటర్లు ఉండగా 6 లక్షల 94 వేల 901 మందికి ఓటర్ స్లిప్పులు అందించగా, 98 శాతం ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. 14175 మందిలో ఆబ్సెంట్, షిఫ్టెడ్ మరణించిన ఓటర్లుగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 1 లక్ష 13 వేల 689 ఓటర్ ఎపిక్ కార్డులను అందజేయడం జరిగిందని, జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో 802 పోలింగ్ కేంద్రాలలో అన్ని వస్తువులు కల్పించడం జరిగిందని ఈనెల 30వ తేదీన నిర్వహించే పోలింగ్ ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 28వ తేదీ మంగళవారం సాయంత్రం ఐదు గంటల వరకు ప్రచార గడువు ముగుస్తుందని, జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులు గుర్తించి, ఎన్నికల నియమ నిబంధనలను అతిక్రమించకుండా సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ సోమవారం సాయంత్రం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## ఖోఖో పోటీలకు బాలికల ఎంపికలు

నాగర్‌కర్నూల్, నవంబర్ 27: జిల్లా కేంద్రంలోని గీతాంజలి క్రీడా మైదానం ప్రాంగణంలో జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్స్ ఖోఖో బాల బాలికల ఎంపికలు సోమవారం చేశారు. ఈ ఎంపికలకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి దాదాపుగా 212 మంది క్రీడాకారులు హాజరయ్యారు బాలికల జట్టుకు 15 మంది బాలుర జట్టుకు 15 మంది ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ కోశాధికారి విలియమ్స్, నాగర్‌కర్నూల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ఇన్చార్జి నిరంజన్ యాదవ్, ఎస్‌పిసి కోఆర్డినేటర్ ప్రసాద్ గౌడ్, మాజీ ఎస్‌జిఎఫ్ కార్యదర్శి వెంకటయ్య హాజరయ్యారు. అనంతరం ఎంపికైన క్రీడాకారులను ఉద్దేశించి తెలంగాణ ఖోఖో అసోసియేషన్ కోశాధికారి జిఏ విలియమ్స్‌మాట్లాడారు. ఎంపికైన క్రీడాకారులకు వచ్చేనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు కోచింగ్ క్యాంపు ఉంటుందని, ఈ క్యాంపుకు అందరూ విధిగా హాజరుకావాలని చెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జూనియర్స్ బాల బాలికల జట్టులు వచ్చేనెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లా నందిపేటలో 42వ రాష్ట్రస్థాయి జూనియర్స్ క్రీడా పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, షంషేర్ ఆలీ, పిడి వెంకటేష్, నాగర్‌కర్నూల్ జిల్లా షూటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శి పూర్ణచంద్, తగ్గఫర్ ప్రధాన కార్యదర్శి ప్రకాష్, కృష్ణ, యాదయ్య, రవి, భాస్కర్, చక్రవర్తి వెంకటేష్, నవీన్ నాయక్, మోహన్‌లాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఖోఖో అసోసియేషన్ ఇంచార్జ్ సామా రమేష్ తెలిపారు.

## దివ్యాంగులందరూ ఓటు వేయాలి

నాగర్‌కర్నూల్, నవంబర్ 27 : జిల్లాలో ఉన్న దివ్యాంగులందరూ పోలింగ్‌లో పాల్గొని తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్‌పీఆర్‌డీ దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోట్ల గౌతమ్ దివ్యాంగులకు సోమవారం ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జిల్లాలో కొందరు దివ్యాంగులు ఇప్పటికే ఇంటి వద్ద ఓటు వేశారని, ఆ సౌకర్యం లభించని వారు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు వేయాలని కోరారు. దివ్యాంగులందరూ ఓట్లు వేస్తే ఆ ప్రభావం రాజకీయ పార్టీలపై ఉంటుందని అప్పుడు రాజకీయ పార్టీలు దివ్యాంగులపై ఆలోచిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లలేని వారిని ఎన్నికల సంఘం రవాణా సౌకర్యం కల్పించిందని సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పోల్ చిట్టీలు అందనివారు వెంటనే బీఎల్వోలను సంప్రదించాలని, ఎన్నికల సంఘం వెబ్‌సైట్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఓటర్ లిస్టులో పేరు ఉందో లేదో ఒకసారి చెక్ చేసుకోవాలన్నారు.

## ఎస్‌జీఎఫ్‌కు ఎంపికైన తైక్వాండో విద్యార్థులు

నాగర్‌కర్నూల్, నవంబర్ 27 : జిల్లాకేంద్రంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి తైక్వాండో టోర్నమెంట్‌లో క్యోరుగి విభాగంలో అండర్-14 అండర్-17 విభాగాల్లో బాల బాలికలను గెలుపొందిన వారిని సోమవారం ఎంపిక చేశారు. సోమవారం జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పాండు, ప్రసాద్‌గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో ప్రతిఒక్కరూ మార్షల్‌ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. రాష్ట్రస్థాయిలో టోర్నమెంట్‌లో మంచి ప్రతిభ కనబరిచి పథకాలు సాధించాలని క్రీడాకారులను కోరారు. కార్యక్రమంలో జిల్లా తైక్వాండో జనరల్ సెక్రటరీ మాస్టర్ రవికుమార్, ట్రెజరర్ మాస్టర్ స్వాతి, రామకృష్ణ, వెంకటస్వామి, జాంగిర్, అశోక్, చందు, నాగరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**PLOT FOR SALE**
★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314453

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794